746) శంకరాభరణం

ప॥ రంగ రంగ రంగపతి రంగనాథా నీ । సింగారాలె తఱవాయ శ్రీరంగ నాథా ॥

చ॥ యేపొద్దు బవ్వళించి యింతులబోగము నీకు । రావు గొలు వెప్పుడోయి రంగనాథ ।
పాపసెజ్జ మీదనుండి వచ్చినవిరహము నీకు । పో పో వయ్యాళి యెప్పుడో రంగనాథా ॥

చ॥ తతి నేడుగోటలలో తగు సన్నలే నీఖు । రతి జలకే లెప్పుడు రంగనాథ ।
కుటిలపు నగరిలో కుంటెనమాటలే నీకు । హితవై వీది వసంత మెన్నడో రంగనాథ ॥

చ॥ కావేటి రంగమున కాంతపై పాదాలు చాచి । రావు పోవెక్కడికిని రంగనాథ ।
శ్రీవేంకటాద్రి మీద చేకొని నిల్చితివి । యేవేళ చూచిన నీవే యిటు రంగనాథా ॥